**Publication:** Andhra Prabha
**Date:** May 01st 2019
**Headline:** FTCCI Organises 2-day UNPD Member State Training Programme for Telangana Officials
**Page No: 6**
**Edition:** Hyderabad

# తెలంగాణ అధికారులకు ఎఫ్‌టీసీసీఐ 2 రోజుల శిక్షణా కార్యక్రమం



**హైదరాబాద్:** ఈ ఏడాది ఫిబ్రవరిలో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఎఫ్‌టీసీసీఐ) ట్రేడ్ అండ్ కామర్స్‌పై ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్ చేతుల మీదుగా శిక్షణా కార్యక్రమాన్ని యూనైటెడ్ నేషన్స్ ప్రొక్యూర్‌మెంట్ డెవలప్‌మెంట్ (యూఎన్‌పీడీ) న్యూయార్క్ .. మబోజా శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చట్టారు. సరిగ్గా ఒకనెల తర్వాత యూఎన్‌పీడీకి చెందిన నిపుణులను రప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులు బిడ్‌లలో ఎలా పాల్గొనాలనే అంశంపై శిక్షణ ఇప్పించారు. ఇదిలా ఉండగా యూనైటెడ్ నేషన్స్ గత ఏడాది 2018లో 17 బిలియన్ డాలర్ల విలువగల వస్తువులు... సేవలు సేకరించింది. కాబట్టి భారత్ కూడా యూనైటెడ్ నేషనల్ బిడ్డింగ్‌లో పాల్గొని పెద్దెత్తున కాంట్రాక్టులు దక్కించుకోవచ్చు. యూఎన్‌తో వ్యాపారం చేయాలనుకునే వారు ముందుగా యునైటెడ్ నేషన్స్ గ్లోబల్ మార్కెట్‌ప్లేస్ (యూఎన్‌జీఎం)లో రిజిస్టర్ చేసుకోవాలని యూఎన్‌పీడీ ప్రొక్యూర్‌మెంట్ ఆఫీసర్ అతుల్ కౌశల్ చెప్పారు.రెండు రోజుల పాటు జరిగే శిక్షణా కార్యక్రమంలో యూఎన్‌తో చేపట్టే వ్యాపారానికి కావాల్సిన అంశాల గురించి వివరిస్తారు.కాగా భారత్ నుంచి యునైటెడ్ నేషన్స్ ...ఫార్మాస్యూటికల్స్, వ్యాక్సిన్స్, వైద్యపరికరాలు, గర్భనిరోధక మాత్రలు, ఎలక్ట్రానిక్స్, ఆహారం, పానీయాలు, జనరల్ మెషనరీ, ఇంజినీరింగ్, రీసెర్చ్ సర్వీసెస్, మేనేజ్‌మెంట్ సర్వీసెస్, హెల్త్‌కేర్ సర్వీసెస్, ట్రాన్స్‌పోర్టేషన్, స్టోరేజీ, మెయిల్ సర్వీసెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్‌లు 907 మిలియన్ డాలర్ల విలువ చేసే వస్తువులను భారత్ నుంచి సేకరిస్తుంది. టీఎస్‌టీపీసీ, టీఎస్ఐఐసీ, ఈ-గవర్నెనన్స్, ఏపీఈడీబీ అధికారులు శిక్షణ తీసుకున్నారు.